ANDHRA BHOOMI SECUNDERABAD
Phone No 74003.

ఉదయం ★ ★ Regd: A-389.

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

110421

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 15	4-00
100 అం. 12 నెలలు	,,	3.00
కంపెనీలు పెండరు కోరు నోటీసులు	,,	6 00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	నికరంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు. 12.00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు. 2-85	రు. 2-25

సంపుటి: 2 సంచిక: 336 ★ సికిందరాబాద్, 23-9-1962 ఆదివారం ★ 6 పేజీలు: 7 నయా పైసలు

నేపా సరిహద్దులో ఇండియా, చైనా దళాల మధ్య కాల్పులు

మూడవరోజు కూడా ఉండుండి కొనసాగుతూనేఉన్నట్టు భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

'విస్తరణ కాంక్ష చైనాకే కాని రష్యాకు లేదు

ఫ్రెంచి టెలివిజన్ గోష్ఠిలో నెహ్రూ అభిభాషణ

పారిస్, సెప్టెంబర్ 22 (ఎ. యస్ పి.)

రష్యా మనమ్మాన్తిగానే శాంతిని కాంక్షిస్తున్నదనీ, అదేగాని తమ భూభాగాలను విస్తరించుకోవాలనే కాంక్ష లేదనే తాను విశ్వసిస్తున్నాననీ, కాని గతంలోని స్తరణ కాంక్షను ప్రదర్శించిన నేడు ఇండియాకు నష్టకరంగా ఉన్నదనీ ప్రధాని వ్యక్తం చేస్తున్న చైనావిషయంలో మాత్రం తాను అలా చెప్పజాలనని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

ఫ్రెంచి రేడియో టెలివిజన్ గోష్ఠిలలో వేర్వేరుగా వచ్చిన ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ పై విధంగా సమాధానం చెప్పారు.

రష్యా చైనాల విధానాల మధ్య ఎంతో వ్యత్యాసముందని, విప్లవానంతరం మహత్తర పురోభివృద్ధి సాధించిన రష్యాకు విస్తరణ కాంక్ష లేదనీ సైనిక కూటాలధ్యక్షత్వాన్ని వహించంలోని కొన్ని పాంతాలలో ముడివడి ఉండవచ్చునని, ఆయన అన్నారు

'దురాక్రమణదారులుగాను సామ్రాజ్య విస్తరణకాంక్ష కలవారుగాను మీకు కనిపిస్తున్న చైనా విషయంలోనే అధికంగా చెప్పజాలను అని ప్రధాని నెహ్రూ అన్నారు.

"రష్యా" సంపన్న దేశం చైనా బడుగుదేశం అని ప్రధాని నెహ్రూ అన్నారు.

పరిస్థితి ఆదుపులోనే ఉన్నదని వివరణ

న్యూఢిల్లీ సెప్టెంబరు 22 [యు యస్ ఐ.

నేపా సరిహద్దులో చైనా, భారత దళాలమధ్య గత గురువారం రాత్రి ప్రారంభమైన కాల్పులు నిన్న, నేడూకూడా ఉండుండి కొనసాగుతూనే ఉన్నట్టు అధికార ప్రతినిధి నేడు ఇక్కడ ప్రకటించారు

భారత స్థావరంపై ఎక్కడ నుంచి కాల్పులు జరపడం ప్రారంభించారో ఇంకా చైనా దళాలు అక్కడనే ఉన్నట్టు అధికార వర్గాల వారు అన్నారు

చైనీయులు కాల్పులు జరిగినప్పుడల్లా భారత దళాలు కూడా తిరిగి కాల్పులు జరుపుతున్నట్టు ఈ వర్గాల వారు తెలిపారు

ఈ ప్రాంతంలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉన్నది

చైనాదళాలు కాల్పులు జరుపుతున్న ఈ భారత పెనిక స్థావరం లద్దాఖ్ పర్వత అంచుకు మధ్యగా రెండుమైళ్ల దూరంలో ఉన్నదని విదేశాంగశాఖ ప్రతినిధి నేడు తొలిసారిగా తెలిపారు ఈ ప్రాంతంలో భారత - టిబెట్ సరిహద్దు భాగ్లా.

అయితే ఈస్థావరం పేరును మాత్రం అధికార ప్రతినిధి చెప్పలేకపోయారు.

ఈ భారత సైనికస్థావరం ధోలాకు తూర్పుదిశలో మమారు రెండుమైళ్ళ దూరాన ఉన్నట్టు అధికార ప్రతినిధి నిన్న తెలిపారు. లద్దాఖ్ పర్వత అంచుకు రెండుమైళ్ళ దూరంలో ధోలా ఉన్నది.

చైనీయులు దాడికి గురయిన ఈ స్థావరం సింగాధోలా స్థావరానికి సమాంతరంగా ఉన్నదని అయన తెలిపారు.

ధోలాస్థావరం భారతరక్షమైన పోస్ట్ అని దీనిని నిర్మించిన సైనిక కేంద్రం పేరు చెప్పినట్టు ప్రస్తుతం కాల్పులు జరుపుతున్నారనీ అయన వివరించారు.

భారత భూభాగంలోకి చైనీయులు రెండు మైళ్ళు చొచ్చుకు వచ్చినట్టు కనిపిస్తున్నదని అధికార ప్రతినిధి తమ వివరణలో పేర్కొన్నారు

ప్రధాన సైనిక స్థావరమైన ధోలా దీనికి [illegible] గస్తీ కేంద్రము కూడా పూర్తిగా భారత భూభాగంలోనే ఉన్నాయనీ అయన స్పష్టీకరించారు

భాగ్లా పర్వత అంచు టిబెట్ ప్రాంతంలోకి భారత దళాలు వస్తూ ప్రవేశించ లేదని అయన స్పష్టీకరించారు.

ఈ ప్రాంతంలోని పరిదేశాలపై ఈ వివాదంలో ఉద్దేశ్య పూర్వకంగా చైనీయులు తికమక పెడుతున్నారని అయన ఆరోపించారు.

భారత దళాలకు సంబంధించిన పూర్తి సమాచారం మాత్రమే వివరాలను అయన ఇవ్వలేకపోయారు.

పి. టి. ఐ. వార్తా సంస్థ ఇలా తెలుపుతున్నది.

ధోలాస్థావరంగా ఉన్న ప్రాంతాన్నే స్థానికంగా పెడాంగ్ అని పిలువుతారు. భాగ్లా పర్వత అంచుకు ఆవలివైపున (టిబెట్‌లో) పెగాంగ్ ఉన్నది, ఒక గ్రామాన్ని పెడాంగ్ అనీ పిలుస్తారు అనేవరంగా చైనీయులు తికమక పెడుతున్నారు.

ఇండియా కు తెలిసినంతవరకూ ఆ పేరుగల గ్రామం లేదని అయన వివరించారు.

నెహ్రూ మీనన్‌లకు ఎప్పటికప్పుడు సమాచారం అందచేత

ప్రస్తుత పారిస్ పర్యటనలో ఉన్న ప్రధానికి నేపా పరిస్థితిని గంటగంటకు తెలుపుతున్నారు. న్యూయార్క్‌లో ఉన్న రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ కూడా రక్షణశాఖ ప్రధాన కార్యాలయం నుంచి విదేశాంగశాఖ నుంచీ ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకొంటున్నారు.

ప్రధాని నెహ్రూ, రక్షణ మంత్రి మీనన్ కార్యక్రమాలలో ప్రస్తుతానికి మార్పులేమీ జరగలేదు.

విదు ఉభయులూ ప్రస్తుతానికి భారతదేశంలో లేనందున, నేపా పరిస్థితిపై హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వ్యవహారాన్ని నడుపుతున్నారు.

హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో రక్షణమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు మూడుసార్లు సమావేశమై సుదీర్ఘమైన సంప్రదింపులు జరిపారు. కాబినెట్ సెక్రటరీ శ్రీ యస్ యన్. ఝా రాకుడా నేడు శ్రీ శాస్త్రితో కలుసుకొన్నారు.

కీలక కార్యక్రమం ప్రధాన శ్రీ శాస్త్రి రేపు తిరుగాణి పయనమవుతారు [మిగతా 5 వ పేజీలో]

ఉత్తరసరిహద్దుపరిస్థితే ఇండియాకు జటిల సమస్య

పారిస్‌విలేకరుల గోష్ఠిలో నెహ్రూ వివరణ

పారిస్. సెప్టెంబర్ రాయిటర్

చైనాతోగల ఉత్తర సరిహద్దు పరిస్థితి భారతదేశ విదేశాంగసమస్యలలో కెల్ల జటిలమైనదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు.

మూడు రోజులపాటు పారిస్‌లో గడపి బయలుదేరి వెళ్ళాలనున్న తరుణంలో విలేకరులతో ముచ్చటిస్తూ వేడితో సరిహద్దు వివాదాన్ని శాంతియుతగా పరిష్కరించుకోవాలనే ఇండియా కాంక్షిస్తున్నదనీ కాని అశాంతంగా మా భూభాగంలోకి ప్రవేశించటాన్ని మాత్రం మేము సహించం. మా సరిహద్దులను కాపాడుకోక తప్పదు" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

సరిహద్దు వివాదంపై కొన్ని షరతులకు లోబడి వచ్చేనెలలో చైనాతో చర్చలు జరిపేందానికి భారత ప్రభుత్వ సమ్మతిని తెలియజేసింది.

"మా శాంతియుత సరిహద్దు సమస్యలు దాటి వచ్చినటు ఇటీవలి వార్తలు తెలుపుతున్నాయి కాని వారు 200 గజాలకు మించి రాలేదు కాని వారు మా సరిహద్దును అతిక్రమించారు వారిగస్తీదళాలకు మాగస్తీ దళాలకు తరుచుగా స్వల్పఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి" అని ఆయన అన్నారు

"వారసలు అక్కడ ఉండవలసిన పనేలేదు ఆప్రాంత తమదని వారంటున్నారు. కాని అది తప్పు అని మేము చెప్తున్నాం"అని ప్రధాని నెహ్రూ అన్నారు.

చైనా జరిపిన కాల్పుల అతిక్రమణలో సరిహద్దులో యథాపూర్వ స్థితిని నెలకొల్పాలని ఇండియా ప్రతిపాదనకు నిరాకరణ కాదా అని ప్రశ్నించగా, ప్రధాని నెహ్రూ మందహాసం చేస్తూ" ఆవును ఈ చర్యమాత్రంతో పోవగటం లేదు" అని అన్నారు.

ఉమ్మడిమార్కెట్‌లో సత్వర చర్చలకు

యూరోపియన్ ఉమ్మడి మార్కెట్ రాజ్యాలతో వీలైనంత త్వరలో చర్చలు ప్రారంభించడానికి ఇండియా పూర్తి సిద్ధంగా ఉన్నదని ప్రధాని నెహ్రూ ఎ యఫ్ పి. విలేఖరితో జరిపిన ప్రత్యేక గోష్ఠిలో ప్రకటించారు.

అర్థశాస్త్రుడు డిగోల్ సమక్షంలో టారిఫ్ వాళ్ళముందు ఈ గోష్ఠి జరిగినది.

ఉమ్మడిమార్కెట్‌తో మామూలు వాణిజ్య ఒప్పందం తమ సంకల్పమని అంతకుమునుపో ఉమ్మడి మార్కెట్‌తో మరే విధమైన సంబంధాలను ఏర్పరచుకోవడం ఇష్టంలేదని ఆయనఅన్నారు

డిగోల్‌తో నెహ్రూ ఏకాంత గోష్ఠి

పారిస్, సెప్టెంబర్ 22 ఎ ఎఫ్ పి

ప్రధాని నెహ్రూ నేడు ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగోల్‌తో సమావేశాలు సాగించారు.

అధ్యక్షుడు డిగాల్‌తో 45 నిమిషాల పేపు సేపు చర్చలు జరిపే నిమిత్తం ప్రధాని నెహ్రూ గ్రీన్ విచ్ కాలమానం ప్రకారం 11.30 గంటలకు ఎలిసి సౌధానికి చేరుకున్నారు. వాయుకు తిరుపురా నేటి మధ్యాహ్నం బందారా గించ నున్నారు.

మహాకవి గురజాడ శత జయంతి ఉత్సవాలను ఈ నెల 21వ తేదీన రవీంద్ర భారతిలో డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రారంభించినప్పటి దృశ్యం

మనాలో అత్యవసర పరిస్థితి ప్రకటన

గురువారంనాటి బాంబు ప్రేలుడులకు బాధ్యులైనవారికోసం ఇల్లిల్లు గాలింపు

అర్కా, సెప్టెంబర్ 22 (రాయిటర్)

ఇటీవల బాంబు ప్రేలుళ్ళను పురస్కరించుకొని అధ్యక్షుడు ఎన్‌క్రూమా ఘనాలోనేడు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

అధ్యక్షుడు కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది.

నిన్నరాత్రి దేశంలోని ఉత్తరప్రాంతాలలోనుంచి వదలాది అదనపు పోలీసు బలగాన్ని తిరుగొని వచ్చారు.

గురువారంనాడు రెండుపార్టు జరిగిన బాంబు ప్రేలుళ్ళలో గాయపడ్డవారి సంఖ్య 100 వరకు ఉంటుందని అధికారులు ప్రకటించగా గాయాలతో మరణించినవారి సంఖ్య నిన్నరాత్రి వరకు మూడు అని అస్పత్రి వర్గాల వారు నిన్న ప్రకటించారు.

స్థావకుల దినంగా పరిగణించే బడుతున్న అధ్యక్షుడు ఎన్‌క్రూమా జన్మదినం సందర్భంగా ఆనాటి రాత్రి తీసిన బాంబుల ఉరేగింపులో వేలాది జనం మధ్య ఈ బాంబులు పేలినవి.

గత ఏడువారాల కాలంలో ఇటువంటి ప్రేలుళ్లు జరగడం ఇది మూడవసారి. ఈసారి ప్రేలుళ్ల ఫలితంగా మరణించిన వారిలో ఒకడు 18సంవత్సరాల బ్యాండ్‌మన్.

ఘన రేడియో నేడు సాధారణ వార్తా ప్రసారంలో ప్రకటించిన అత్యవసర పరిస్థితి నిబంధనల ప్రకారం ఉరేగింపులన్నీ నిషేధించ బడినవి. కర్ఫ్యూ విధించవచ్చు. ఇండ్లలో ప్రవేశించి సోదాలు చేయడానికి పోలీసులకు ప్రత్యేక అధికారాలు ఇవ్వబడతాయి.

మరి కొన్నిరోజులలో ప్రధాని నెహ్రూ ఈదేశంలో పర్యటనకు రావలసున్న సమయంలో ఈ అత్యవసర పరిస్థితి ప్రకటించ బడినది.

అధ్యక్షుడు ఎన్‌క్రుమా అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పటి నుంచి, ఉక్కుశిరస్త్రాణాలు ధరించిన సాయుధ పోలీసులు గుప్త ఆయుధాలతో ఇల్లుల్లూ సోదాచేయటం ప్రారంభించారు.

ఇటీవలి ప్రేలుడు సంఘటనలకు బాధ్యులైన వారికోసం రాజధాని నగరం అంతా ఇట్లుగా సర్వత్రా పోలీసు దళాలు పోరాలు జరుపుతున్నాయి.

నైజీరియా హైకమిషనర్ ఇటీవలి కూడా సోదా చేయాలని పోలీసు దళాలు యత్నించాయి. ఆ హైకమిషనర్ అధికారులకు ఆక్షేపణ తెలుపగా వారు క్షమాపణ చెప్పుకొన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఘనా పర్యటన కార్యక్రమం

రాత్రి ప్రయాణ భారం లేకుండేందుకు ఒక రోజు తగ్గింపు

అక్రా, సెప్టెంబర్ 22 [రాయిటర్]

వచ్చే బుధవారం ఇక్కడకు రానున్న భారత ప్రధాని నెహ్రూ తమ పర్యటన కార్యక్రమాన్ని ఒక రోజు తగించుకున్నారు.

స్థానిక కాలమానం ప్రకారం ఈనెల 29 శనివారం 11 గంటలకు ఆయన ఇక్కడనుండి బయల్దేరి వలసి ముందుగా అనుకున్నారు. కాని దురాత్రుల ప్రయాణభారాన్ని తగించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఒక రోజు తగ్గించుకున్నారని తెలుస్తున్నది.

ఆ రోజు శ్రీ నెహ్రూ ఇక్కడొక వ్యక్తిగత కాలేజీలో సమావేశంలో ప్రసంగించి ఘనా విశ్వవిద్యాలయాన్ని సందర్శించవలసివున్నారు.

అర్జెంటైనాలో ప్రభుత్వాధికారాలు సైన్యం కైవసం

అధ్యక్షుడు జోస్ మేరియో రాజీనామా ఇచ్చాడని ప్రకటన

బ్యూనస్ ఐర్స్, సెప్టెంబర్ 22 (రాయిటర్)

అర్జెంటీనా సైన్యంలోని తిరుగుబాటువర్గం నేటి ఉదయం టాంకుల సహాయంతో నగర మధ్యంలో ఉన్న ప్రభుత్వ భవనాన్ని స్వాధీనపరచుకొన్నది

ఆ తర్వాత అధ్యక్షుడు ప్రభుత్వ భవనాన్ని వదిలిపెట్టి నగరవాలిమెంలో ఆలివోస్‌లో ఉన్న తమస్వంత భవనానికి వెళ్ళారు.

ఇక కొద్ది నిమిషాలలో తిరుగుబాటుదారుల విస్తారనగా ప్రభుత్వ భవనపు భాగాలు భద్రతాధికారి లెఫ్టినెంట్ కర్నల్ రుల్ పెడో పెరెముట్టి ఆయన అధికారులు కూడా ఆలివోస్‌కు వెళ్లిపోయారు.

వెంటనే ఒక అధికార ప్రకటనలో పౌరులకు అధ్యక్షునికి వ్యతిరేకంగా తాము ప్రభుత్వాన్ని స్వాధీనం చేసినట్టు ప్రకటించినది. అధ్యక్షుడు రాజీనామా సమర్పించాడని కూడా ప్రకటించినది.

సైనిక సైమాసిక దళాల అధిపతులను కూడా సంయుక్త ప్రభుత్వంలో పాలొనవలసినదిగా పౌర దళం కోరినట్టు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. అధ్యక్షుడు గిడో ఇదే ప్రస్తుత క్లిష్ట పరిస్థితికి కారణమని వారు ప్రకటించారు

అధ్యక్షుడు జోస్ మేరియా గిడో నిన్నరాత్రి సైనిక వాయుకులను బర్తరఫ్ చేసి మూడు సాయుధ వాయుకత్వం తమవద్ద చేసుకొని సైనికదళాలన్నిటిని బరాన్స్‌లోకి తిరిగి వెళ్లవలసినదిగా ఆదేశించారు.

రెండు సైనిక వర్గాలను బలపరచే రేడియో సెమన్లుకూడాగిడో సందేశాన్ని ప్రసారం చేసినవి.

సైనిక కార్యదర్శి జనరల్ జోస్ ఆర్జెంటినో వార్మెజో సర్ వియా రాజీనామా అంగీకరించానని నిర్వహించాడని జనరల్ జువాన్ కార్లోస్ లోవియాను పదాతిదళాల అధిపతి జనరల్ బెర్నార్డినో గోంలను బర్తరఫ్ చేశానని అన్నాడు.

ఇరు పక్షాలచే ఉత్తర్వు ఉల్లంఘన

సైన్యాలన్నిటనీ బరాన్స్‌లోకి వెళ్ళిపోవలసినదిగా అధ్యక్షుడు ఆదేశించిన గంట తర్వాత కూడా తమయ సైనిక వర్గాలవారు బయటనే ఉండటాన్ని ఇటీ చూస్తే ఆయన ఆజ్ఞ పాటించినట్టు లేదు.

తిరుగుబాటు రేడియో దురాక్రమణ ద్వేషపూరిత ప్రచారాన్ని ఆపకొనసాగిస్తూ వేస్తున్నది. కాంపోడెల్ మేయో ప్రాంతం నుంచి రోసారియోకు వచ్చిన విదేయ దళాలు వెనక్కి తగ్గడం నిలిపివేశారు గనుక వారిపై తమ సైమాసిక దళాలు దాడిజరపగలవని హెచ్చరించినది.

తీవ్ర సంఘర్షణలు మంత్రుల రాజీనామా

బ్యూనస్ ఐర్స్ మరుసటిరోజులు పెద్ద పెట్టు లివనస్తున్నాయి.

పెక్కుమంది మంత్రులు రాజీనామా చేసారు. అధ్యక్షుడు గిడో కూడా రాజీనామా చేసినట్టు వదంతులు వ్యాపించాయి కాని తరువాత అధికారవర్గాల వారు వాటిని ఖండించారు. తామరాజీనామా చేయలేదనీ, పదవిలో ఉండడమే తన విద్యుక్త ధర్మంగా భావిస్తున్నానని గిడో జనరల్ అనేగానియతో అన్నాడనీ

విమాన దాడులు

బ్యూనస్ ఐర్స్ నగరంపై నేడు విమానాలు బాంబుల వర్షం కురిసినట్లు రాయిటర్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

నేపాలీ విదేశాంగ మంత్రి రిషికేశ్ షాహా పదవిలో మార్పు

రాజ సౌదంలో ప్రత్యేకరాయబారిగా నియామకం

ఖాట్మండూ, సెప్టెంబర్ 22 పి. టి. ఐ.

మంత్రి మండలిలో ఐక్యతను, పరిపాలనాన్ని పెంపొందించేనిమిత్తం నేపాలీ విదేశాంగ మంత్రి రిషికేశ్ షాహాను తొలగించినట్లుగా అధికార ప్రకటన వెలువడింది.

డాక్టర్ తుల్సీగిరి కే పరిగి విదేశాంగ శాఖను అప్పగించారు.

అని రుద్ర ప్రసాద్ సింగ్ అనేమంత్రికి కూడా పదవి భద్రత్వం కలిగింది. ఆయన నిర్వహిస్తున్న శాఖలను విశ్వబంధు థాపాకు అప్పగించారు.

శ్రీ షాహిను ప్రత్యేక రాయబారిగా ప్రత్యేక బాధ్యతలను నిర్వహించే నిమిత్తం రాజ సౌదంతో సంబంధం కలిగి ఉండేట్టుగా నియమించారు

కాసోకు నెహ్రూ పయనం

పారిస్, సెప్టెంబర్ 22 [ఎ యస్.పి.]

ప్రధాని నెహ్రూ నేటిరాత్రి భారతీయ కాలమానం ప్రకారం, 2 గంటలకు ఇక్కడ నుంచి రోమ్ మీదుగా నైజీరియా రాజధాని లాగోకు బయలుదేరి వెళ్లారు. ప్రధాని నెహ్రూ నైజీరియాలో పర్యటన సాగుతుంది.

నేపా ప్రాంతంలో విమాన ప్రమాదం

ఎనిమిది మంది మృతి

కలకత్తా, సెప్టెంబరు 22 [పి. టి. ఐ]

అహార పదార్థాల సరఫరాను నిర్వహిస్తున్న ప్రైవేటు కంపెనీకి చెందిన విమానం నిన్న సాయంత్రం నేపా ప్రాంతంలో కూలిపోయినది అందులోనివారు ఎనిమిది మంది మరణించినట్టు నేడిక్కడికి సమాచారం అందింది.

ఆ విమానంలో పైలట్, సహాయ పైలట్, రేడియో ఆపరేటర్, మరి ఐదుగురు సిబ్బంది ఉన్నారు.

'యుద్ధప్రమాదం లేకపోలేదు'

సమితి సమావేశంలో సోవియట్ విదేశాంగమంత్రి హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి సెప్టెంబరు 22 [రాయిటర్] తృతీయ ప్రపంచ సంగ్రామం సంభవించక పోవచ్చునని సోవియట్ యూనియన్ విశ్వసిస్తున్నప్పటికి ప్రస్తుత పరిస్థితులు యుద్ధప్రమాదాన్ని నిరోధించలేనివిగా లేవని సోవియట్ విదేశాంగ శాఖ మంత్రి ఆండ్రి గ్రోమికో నేడిక్కడ ఉద్ఘాటించారు.

ప్రపంచ వ్యవహారాలపై సమితిలో రెండవరోజు సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ యుద్ధ ప్రమాదాన్ని నిరోధించి శాంతిని సాధించాలన్నదే సోవియట్ విదేశాంగ విధానధ్యేయమని శ్రీ గ్రోమికో అన్నారు

'విచ్ఛిన్నకర శక్తులపై కఠిన చర్యలు'

శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

గైకొనాలి

కోయంబత్తూరు, సెప్టెంబర్ 22 [పి. టి. ఐ]

యావజ్జాతికి ముప్పు రేటుగా పరిణమించిన విచ్ఛిన్న కరశక్తులపై కఠిన చర్యలు గైకొనవలసిన సమయం వచ్చిందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేడిక్కడ ప్రకటించారు

కోయంబత్తూరు లెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌లో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పరిధమైన చర్యలు గైకొనకుండా యోచనలో జాప్యంచేసిన పక్షంలో తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చని ఆ విమ్మట చర్యలు నిష్ఫలమని ఆయన అన్నారు.

ఈ శక్తులను అరికట్టడానికి గైకొనే తీవ్రచర్యలేవో సకాలంలోనే జరపాలనీ ఆయన అన్నారు. తత్ఫలితంగా విచ్ఛిన్నకర ధోరణులు అంతం కాగలవనీ ఆయన అన్నారు

'ఇప్పట్లో అమెరికా పర్యటన జరిపే యోచనలేదు'

ఇప్పట్లో అమెరికా పర్యటన జరిపే యోచనేమీ లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేడు పి. టి. ఐ విలేఖరితో అన్నారు.

అమెరికా ప్రభుత్వంనుంచి ఆహ్వానం వచ్చిందా అని ప్రశ్నించగా ఇంతవరకు అలాంటిదేమీ లేదని శ్రీ సంజీవయ్య అన్నారు. ఇటీవల ఒక పిడుగులాగు వున్న సందర్భంలో అమెరికా రాయబారి, తమ దేశ సందర్శించాలనే అభిలాష ఉన్నదా అని అడిగారనీ, ఇంతవరకు అధికారికంగా ఆహ్వానం లేదనీ ప్రస్తుతం కాని, ఆదృశ్యం కాని అమెరికా పర్యటన జరిపే దుకు తగిన వ్యవధి, సమయ ఒకటి వల్ల లభించలేదనీ ఆయన అన్నారు.

వచ్చే గురువారం నగరానికి శ్రీ సంజీవయ్య రాక

హైదరాబాదు, సెప్టెంబర్ 22 [ఎ ఎన్ ఎస్.]

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య యీ నెల 27వ తేదీ ఉదయం హైదరాబాదు నగరానికి వస్తారు ఆ రోజు సాయంత్రమే ఆయన విమానంలో ఢిల్లీకి వెడతారు

హైదరాబాదు సెప్టెంబర్ 22 [ఎ. యస్ యస్]

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం యీ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలకు గాంధీభవన్ లో సమావేశమౌతుంది

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ విజృంభణ మందగింపు: కెన్నెడీ వ్యాఖ్య

కొలంబస్ సెప్టెంబరు 22 [రాయిటర్]

కెరిబియన్ సముద్ర ప్రాంతంలో కాని బెర్లిన్‌లో కాని, మరెక్కడైనా కాని దురాక్రమణ చేయకొనడానికి అమెరికా సర్వసన్నద్ధంగా ఉన్నదని అధ్యక్షుడు కెన్నెడీ నిన్నరాత్రి ప్రకటించారు.

రోడ్ ద్వీపంలోని న్యూపోర్టునుంచి నిన్న ఇక్కడ ఏర్పాటైన డెమొక్రాటిక్ పార్టీ సమ్మేళనవారికి టెలిఫోన్ ద్వారా పంపిన సందేశంలో ఆయన పై విధంగా అన్నారు.

కాని అధికారంలోఉన్న 20 నెలల కాలంలో కమ్యూనిస్టు విజృంభణ మందగించిందని కెన్నెడీ అన్నారు

కాని అధికారం స్వీకరించినప్పుడు 1961 జనవరిలో క్యూబాపై బెర్లిన్‌లోను, గిజంగా కాంగోలోను కాస్ట్రో కాంబియన్‌లోనూ కమ్యూనిస్టు బలాలు దక్షిణ వియత్నామ్‌లోను తలెత్తుతున్నాయి అని ఆప్పటి మాటి వేటికి వాటి విజృంభణ కుంటుబడి నవి సమస్యానికి నివారణోపాయం బలమేనని ఆయన అన్నారు.

పంచాంగం

ఆదివారం
23-9-1962

శ్రీ శుభకృత్నామ సం॥ భాద్రపద బహుళ దశమి వరకు 2-19 వరకు, పునర్వసు ఉదయం 8-9 వరకు, వర్జ్య మా యం॥ త్రం॥ 4.50 మొదలు 6.34 వరకు, శూన్యతిథి.

వ్యాపారస్తులకు: మార్కెట్టు బందు కైతులకు:- పశు, కృషివృద్ధి, ఇతరవ్యవహాయ పనులకు అనుకూలము

మంచి చెడ్డలు:- స్థిరాస్తి లాభాదేవీలకు, డబ్బు ఇచ్చి పుచ్చుకోడానికు శుభకార్య నిర్ణయాలకు, అధికార్ల మెప్పుపొందుటకు. నూతన గృహప్రవేశమునకు, వాహనాలకు, బ్రదుమిత్రులతో వ్యవహారించుటకు, వినోదాలకు, క్రీడలకూ మంచిది, మోసగించకుండా చూడండి.

అదృష్ట సంఖ్యలు:-5-8-4

ఆంధ్రభూమి

ఆదివారం 23 సెప్టెంబరు. 1962

ముదురుతున్న సంఘర్షణ

ప్రధాని నెహ్రూ, రక్షణమంత్రి కృష్ణమీనన్ ఉటయులూ యింటలేరు. ఒకరు పారిస్‌లోనూ మరొకరు న్యూయార్కులోనూ రాజ్య కార్యాలమీద ఉన్నారు. ఇక్కడి మన ఈశాన్య సరిహద్దులో చైనా సేనలు విజృంభించి ఖడ వాదానికి (లేదా 'మరతుపాకి' వాదానికి) దిగారు. పెకింగ్ నియంతలు అనంతమైన ఉత్తర ప్రత్యుత్తరాలు మన ప్రభుత్వంతో నడుపుతూ, అదే సమయంలో సరిహద్దుల వద్ద కాల్పులకు దిగారు. గురువారం రాత్రి తొమ్మిదిగంటలకు ప్రారంభించి, తెల్లవార్లూ ఉండీ ఉండీగీ కాలుస్తూనే ఉన్నారట. మన స్థావరం దగ్గరకు ప్రాకుకుంటూ వచ్చి, చేతి బాంబులు విసిరారట. మన సైనికులు ముగ్గురు గాయపడారని విదేశాంగ శాఖ ప్రకటన.

మన సైన్యం తిరుగు కాల్పులు జరిపిందట. 'చీనీ' వాళ్ళు గాయపడ్డారో లేదో తెలియదు.

పెకింగు వార్తా పత్రికలలో తల్లకిందుల వార్తలు ప్రచురితమవుతున్నాయి. మనమే "దురాక్రమణ" జరిపి వాళ్ళ భూభాగంలోకి వెళ్ళి కాల్పులు సాగిస్తున్నామని అభాండం: "తస్మాత్ జాగ్రత: ఇలా అయితే పెద్ద యుద్ధం రాగలదు:" అని పెకింగ్ ప్రభుత్వం మనల్ని ఎదురు తిరిగి భయపెడుతున్నది: చైర్మన్ మావో-సే-యింగ్ అర్జంటుగా వాళ్ళ కమ్యూనిస్టు హైకమాండునూ, వైమానిక దళ అధికార్లనూ, సమావేశ పరచి మంతనాలు జరిపాడట. ఇంతవరకూ నడిచిన సరిహద్దు నాటకంలో [వాయువ్యంలో గాని, ఈశాన్యంలో గాని] మావో-సే-యింగ్ పేరు రాలేదు. ఇప్పుడు సాక్షాత్తూ మూల విరాట్టు కదులుతున్నాడన్న మాట

ప్రధాని నెహ్రూ లేకపోతే ఢిల్లీ పాలకవర్గం ఆలోచనలే స్తంభించి పోతాయి. రక్షణ మంత్రి కూడా లేడంటే యిక అడగనక్కరలేదు నిర్ణయాలు తీసుకునేదెవరు: చైనీయులు మరీ మరీ విజృంభిస్తే ఏం చెయ్యవలసి ఉంటుందో ఉత్తరులు జారీచేసేదెవరు: రక్షణ శాఖలో అధికారులున్నారు నిజమే. విధానాలేవైనా, చివరకు రంగంలో కురికి చైనీయులను అడగించవలసింది సైనికులనే కదా! వాస్తవమే: కాని "పాలసీ" నిర్ణయించేది మంత్రివర్గం కదా! అనగా నెహ్రూ కృష్ణమీనన్‌లు వాళ్ళ వచ్చేవరకూ పరిస్థితిని యథాతథంగానే ఉంచాలి. పొగా, యిదివరలో కొన్ని వందల "ఆక్షేపణ" పత్రాలను పంపించారు గనుక, అదే నమూనాలో మరొక పత్రాన్ని విదేశాంగ శాఖ పంపిస్తుంది.

సరిహద్దుల నిర్ణయంలో సంప్రదింపులు జరపడానికి ఇండియా చేసిన సూచనలన్నింటిని పెకింగు తిరస్కరించింది. బేషరతుగా సంప్రదింపులు జరగాలట. అంతేకాక మన ప్రతినిధి వర్గం ముందుగా పెకింగ్ వెళ్ళాలట. దురాక్రమణ జరపడమేకాక, మన చేత "దాసోహమ్" అనిపించవలయాలని దురహంకారం ప్రదర్శిస్తున్నది. యుద్ధానికి వెనుదీయనని హుంకరిస్తున్నది.

దురాక్రమణ రంగాన్ని వాయువ్యాన్నుంది ఈశాన్యానికి మార్చింది చైనా: సూక్ష్మంగా చూస్తే లడక్‌లో కన్న నెపాలోనే ఎక్కువ విజృంభిస్తుందని తోస్తుంది. లడక్‌పైన సోవియట్ సరిహద్దున్నది. ప్రస్తుతం రష్యాకూ చైనాకూ మధ్య కొంచెం ఎడమొగం పెడ మొగంగా ఉంది. పైగా లడక్‌లో పాకిస్తాన్ వాటా కోరవచ్చు. భౌగోళికంగా చూసినా, నేపా దగ్గిర దురాక్రమణ సులభతరం. టిబెట్టులోంచి అవలీలగా చొచ్చుకు రావచ్చును. పైగా ఆ గజిబిజి ప్రాంతంలో నాగాలు, పాకిస్తాన్, బర్మా, అందరూ ఇండియాకు వ్యతిరేకమే. పరిసరం అంతా చైనాకు అనుకూలం. ఈ మారు మూలలో తన బలాన్ని ప్రదర్శిస్తే, సిక్కిమ్, భూటాన్, నేపాల్‌మీద తన ప్రభావం ప్రసరించి, ఉత్తరోత్తరా వాటిని కూడా కబళించవచ్చు. తద్వారా ఆగ్నేషియాసియాలో తన ప్రాభవం పెంచుకోవచ్చును ఒకే దెబ్బకు ఎన్నో పిటలు రాలితన వలలో పడతాయి.

ఎటు చూసినా, చైనా పీడ మనకింతటిలో వదిలేటట్టు లేదు గొల్ల పిల్లవాడు తోడేలు కథలోలాగ అడుగడుగునా మడత పేచీలు వేసి హుంకరిస్తున్నదిగాని. రాజీపడే ఉద్దేశం చైనాకు ఏ కోణానా కనిపించదు. అటు రష్యాతో రానురాను తగాయిదా ఎక్కువ చేసుకుంటున్నది; యదార్థమో కాదో తెలియదుగాని. చైనాలోని రష్యన్ దౌత్యకార్యాలయాలను [రాయబారి కార్యాలయం కాదు: అంటకు తక్కువ స్థాయిలోని కాన్సులేట్ ఆఫీసులు] మూసివేయవలిందని పెకింగ్ ప్రభుత్వం రష్యాను ఆదేశించిందట. పశ్చిమ జర్మనీ వారా సంస్థ ద్వారా ఆ వార్త వెలడయింది కాబట్టి ఎంతవరకూ నిజమో చెప్పలేము ఏమైనా అసభ్యం మట్టుకు కాదు. రష్యాతో యుగసవేకియాలో స్నేహసూత్రాలు తెంచివేసుకుంటున్నది. మనతో కయ్యానికి కాలు దువ్వుతున్నది అస్త్రశస్త్రాలను ఉత్పత్తి చేసుకున్నది.

ఈ పరిస్థితిలో ఇండియా కర్తవ్యమేమిటి: ఆలోచించి సంతి మేరకు మన భూభాగానికి తిలోదకాలిచ్చి ఊరకోవడమేనా: ఊరకుండే అంత్కెడా: ఎక్కడదాకా వచ్చి చైనా ఆగుతుందని హామీ ఉందా: ఉన్నపక్షివలె యిసురిలో తిలదూర్చి సమస్యే లేదని రాజకీయం యిచ్చెన్నో చేయలేము. మన కివిమున్నా లేకపోయినా స్పష్టమైన నిర్ణయానికి వచ్చి ఆచరణలో పెట్టవలసిన తరుణం ఆసన్నమైనది.

వినాయకుడి వీణ

నిర్హేతుకమైన భయాలూ ద్వేషాలూ కొందరు పెంచుకుంటారు. లేదా బహుశా వాళ్ళకు తెలియకుండా వాళ్ళలో అవి ప్రవేశిస్తాయి. అదొక రకమైన మానసిక అనారోగ్యం అని మానసిక శాస్త్రవేత్తలంటారు. ఎంతవరకూ నిజమో మనకు అనగా సైకాలజీశాస్త్రంతో పరిచయం లేని వాళ్ళకు తెలియదు. కాని వైద్య శాస్త్రంలో అదొక విశిష్ట విభాగంగా స్థిరపడింది. కొన్ని ఆహారపదార్థాలుతిని కొందరికి "ఎలర్జీ" వస్తుంది. లోపం ఆహారపదార్థంలో లేదు. తినేవాడి శరీరతత్వంలో ఉంది. "ఎలర్జీలు" రకరకాలుగా ఉంటాయి. ఒక ప్రఖ్యాత తెలుగు రచయిత్రికి కొద్దిరకాలకే ఎలర్జీ: కొద్దిరకమైన పూసైదాలు కనపడ్డమెత్తి మంచమెక్కి నించుకుంటుంది. కొందరికి ఎలకలంటే భయం. ఒక స్నేహితుడి భార్యకు అమధ్యనొక వింత ఎలర్జీ వచ్చింది: బంగారం పగ్గరిస్తే ఒళ్ళంతా దద్దుర్లు లేవి, చర్మం మంటలెక్కి ఆరాటపెట్టేది. లోనంబంగారంలో ఉదరగలమా?-బంగారంతాకి తెదాలు బట్టుపడేవాళ్ళున్నారని అమెరికాలో తేలింది!

ఇటీవల దేశంలో కొందరు రాజకీయ వాయకులకూ, కవులకూ, పండితులకూ, కొత్తరకం "ఎలర్జీలు" పట్టుకున్నాయి. కొందరికి ఇంగ్లీషుభాష అంటే ద్వేషం, "ఎలర్జీ" పుట్టుకొచ్చాయి. దాన్ని తొలగిస్తేగాని వాళ్ళ గుండెదడ తగ్గేటట్టు లేదు. అలాగే మరికొందరికి ప్రగతి భావాలంటే భయం: అభ్యుదయ కవిత్వమంటే ద్వేషం: అభిరక్త సహకవి గురజాడ రచనలన్నా కొందరికి ఎలర్జీ పుట్టుకొస్తోంది! బంగారమంటే ఎలర్జీలాగే గురజాడ కవిత్వమన్నా ఎలర్జీ!

* * *

గురజాడ శతజయంతి ఉత్సవ సందర్భంలో "ఆంధ్రపత్రిక" దినపత్రిక అనుబంధం ప్రచురిస్తూ, అందులో ఒకకొత్తక్రిక అందించింది శీర్షికలో కొత్తదనం ఉంది. చక్కని సమీక్షనుంది. ఆంధ్ర సాహిత్యపై గురజాడ ప్రభావం ప్రసరించిఉందని పత్రిక లో. నేటి సాహిత్య స్థితి ఎలాగుందో దేరి-అని ప్రశ్న వేసి, సుమారు ముప్పయిమంది ప్రముఖులచేత జవాబులు రాయించి ప్రచురించింది. సమాధానం రాసిన వారిలో కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారొకరు.

నిజానికి కమిటి నివేదికలలో "మీట్ ఆఫ్ మైండ్" లాగ, అందరి సమాధానాలూ ఒక ఎత్తయితే విశ్వనాథ వారి సమాధానం ఒక ఎత్తు. గురజాడ ప్రభావంమీద ఆయన అభిప్రాయాలు ఆటుంచుదాము. మధ్యలో వ్యావహారిక భాషావాదం, ఇంగ్లీషుకవులు షేక్స్పియర్, మిల్టన్, జార్జ బెర్నార్డ్ షా, పి. బి. వోడ్‌హౌస్-యీ గొడవలన్నీ వచ్చాయి. ఇప్పట్లో ఇంగ్లీషుభాష రేళయండి పోతుందనే భయం లేదని వారన్నారు వ్యంగ్యంగా అన్నా, వారి ఆశీర్వాదం తలిస్తూనే అన్నదాదులం కోరుతున్నాము. "షేక్స్పియర్ నాటకాలు చదవక పోతే, చిత్త ఎంబ్యాలెమే కలుగుదన్న వారిని నేను విశ్వవిద్యాలయ సెనెట్‌లో విన్నాను" అని ప్రశ్నవాళ్ళకు విశ్వనాథ వారు సంధేహమేమిటి! ఆ సెనేట్ [వినుము డెపరీ] గాని నిత్యం వలిశారు

* * *

విశ్వనాథవారు యింకా యిలా వ్రాశారు

"ఇంగ్లీషు మనకున్నది కదా! షేక్స్పియర్, షెల్లీ, కీట్స్, మిల్టన్, మెకాలే మొదలైనవారి గ్రంథాలు నలిపెట్టి జరవ్వ. పి. జి. వోడ్‌హౌస్ మొదలైనవారి గ్రంథాలే ప్రధానంగా చదివిస్తాం. మిలన్ అన్నమవుతాడా? "కాంసన్ అగోనిస్టిక్" అన్నమవుతుందా?.... జి. బి. షా వాడుక భాషలో వ్రాశాడా? హెచ్. జి. వెల్స్ వ్రాశాడా? మనం లక్ష్యం పెట్టుకున్న భాషలేకపోతే రచ్చిపోతామనుకుంటున్నామో. ఆ ఇంగ్లీషుభాషలో లేని మాధుర్యం, మన తెలుగు భాషకెందుకు? తెలుగు భాషను యింకా చంపాలని ఆశా?"

అంటూ చివరి పాదంలో పద్దాకవి సమ్రాట్.

* * *

ముఖ్యంగా రెండుమూడు విషయాలిక్కడ స్పష్టంచెయడం మనకూ, విశ్వనాథవారికీ, హెచ్. జి. వెల్స్ ప్రాయలేదనీ, విశ్వనాథవారు ఏ ఆధారం మీద అనగలుగుతున్నారో తెలియదు. వాళ్ళు వ్రాసింది వాడుక భాషలో కదా మరేమిటి? ఇక్కడొక విషయం గుర్తుచేయాలి. గ్రాంథికం వ్యావహారికం అని మన భాషలో ఉన్నట్టు, సరిగా అదేరకమైన శైలేదాలు ఆధునిక ఇంగ్లీషు భాషలో లేవు అదుస్థితిక్కడ మన తెలుగుభాషకే పట్టింది. విద్యావంతులు మాటాడే భాషకూ [వాపే భాషకూ, ఇంగ్లీషులో తేడా లేదు. ఆ పంగతి విద్యావంతులైన ఏ నలుగురైదుగురు ఇంగ్లీషువాళ్ళతో మాటాడినా విశ్వనాథ వారికి రుజువై ఉండేది.

కాదు పోనీలే మాటాడేటప్పుడు మనం గాని వాళ్లు గాని, కొన్ని పదాలను వదిలేసి మాటాడడం వాక్యాలను పూర్తి చేయకుండా సగంలో వదిలేయడం అలాంటివి చేయడం సహజం. కాగితం మీద కలం పెట్టేటప్పుడు శాస్త్రవాక్యాలను విరించి, పూర్తిగా ఉండేటట్టు చూచుకుని, సరళంగా వ్రాయడానికి ప్రయత్నిస్తాము. ఊత పదాలు వంటివి వదిలేస్తాము: ఇలాంటి జాగ్రత్తలు మనవో, జార్జ బెర్నార్డ్ షా గారు, హెచ్. జి. వెల్స్ గారు అందరూ వ్యావహారిక భాషలోనే వ్రాశారు కాకు [వాళ్ళ వాడుక భాష వేరే "గ్రాంథిక ఇంగ్లీషు" అని, "వ్యావహారిక ఇంగ్లీషు" వేరే ఉందని ఎవరైనా అనుకుంటే అది పొరపాటే అవుతుంది. పోతే 'కాస్త ఇంగ్లీషు" అనబడేది అక్కడి వాడుక ప్రజలు మాటాడే యాసభాష. అన్నదేశాలలో మా అన్న ప్రజలలో మా "గ్రామ్యం" మాటాడే వారు ఉంటారు. దాన్నికూడా పాత్రోచితంగా ఇంగ్లీషు రచయితలు వాడుతూనే ఉన్నారు బెర్నార్డ్ షా గారు అవసరమైనప్పుడు ఆ భాషను విరివిగా గించుకున్నారు.

ఇంగ్లీషులో గ్రాంథికం-వ్యావహారికం అంటూ రకాలులేవు వ్రాశేది మాటాడేది ఒకేరకం భాష. బెర్నార్డ్ షా ఏమిటి-అందరు రచయితలూ ఆభాషనే వాడతారు.

* * *

పి. జి. వోడ్‌హౌస్ ప్రసక్తితెచ్చారు విశ్వనాథవారు. ఆయనేదో తెలికరకం వ్యవహారికంలో, గ్రామ్యంలో, వ్రాసినట్టుగా విశ్వనాథవారు ధ్వనించేస్తున్నారు. అది "గ్రాంథికమైన ఇంగ్లీషు" కాదని ఆయనభావమైతే అదీభావంవాళ్ళు; ఎంచేతంటే, పి. జి వోడ్‌హౌస్ తన పాత్రలచేత కొన్ని 'గ్రామ్య' పలుకులు పలికించినా కథనంలో వోడ్‌హౌస్ వాడింది అతిగంభీరమైనభాష ఆ భాషను బెర్నార్డ్ షా, హెచ్. జి. వెల్స్ వాడాలని విశ్వనాథ అంటున్నారో, సరిగా అలాంటి భాషనే అంత గంభీరంగానూ వోడ్‌హౌస్ వాడాడు. అతడి గ్రంథాలు చదివితే ఇంగ్లీషు భాషా పాటవం మరింత పెరుగుతుంది అత్యంత శిష్టమైన భాషనే ఆయన వాడాడు. ఆమాటకొస్తే ఇంగ్లీషు వచనా రచనా దురంధరులలో ఆయన ఒకడని, తన విలక్షణమైన శైలిద్వారా ఇంగ్లీషు వచన రచనను మనంచిన్నం చేశాడని ప్రస్తుతిస్తూ, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం ఆయనకు "డాక్టర్ ఆఫ్ లెటర్స్" డిగ్రీనిచ్చి సత్కరించింది!

* * *

భాషా పాటవం లేకపోతే మిల్టన్ అర్థమవుతాడా, కార్లయిల్ అర్థమవుతాడా- అదే వచ్చేళ్ళలు విశ్వనాథగారు ఎందుకు చేస్తున్నారో తెలియదు. అవునంటే ఎవరన్నారు? అయితే నేటి ఇంగ్లీషు రచయితలు మిల్టన్ ఉపయోగించిన భాషను వాడరు. కార్లయిల్ భాషనూ వాడరు. మిల్టన్ కాలం నాటి ఇంగ్లీషుకూ, నేటి ఇంగ్లీషుకూ చాలా మార్పు ఉంది. అలాగే, తెలుగులో కూడా పురాణాలనూ, ప్రబంధాలనూ చదవకూడదని, భాషా పాటవం ఉండకూడదని ఎవరూ అనడం లేదు. కాని ఇవాళ తిక్కనలాగా పద్యాలు రాయనక్కరలేదని మాత్రమే ఆధునిక రచయితలంటున్నారు. మిల్టన్‌లాంటి కవిత్వభాషనూ మెకాలేలాంటి వచనంగానీ, వేదెవరూ ఇంగ్లండ్‌లో [వాయరు. అప్పటికీ, యిప్పటికీ భాషా స్వరూపమే మారిపోయింది

తిక్కన్న కాలంలాంటి తెలుగునే నేడు మనం మాటాడుతున్నామా? శతాబ్దాలు గడిచిపోయిన యీ మధ్య కాలంలో భాషలోనే ఎంతో మార్పు వచ్చింది అంతకు సాహిత్య భాషలోనూ వస్తుంది. ఇన్నిట్టం వచ్చిన భాషలో విశ్వనాథవారు [రాయలేరు "ఎవరు వద్దన్నారు?" కాని బెర్నార్డ్ షా వాడుక భాషలో [వాయలేదని వెల్స్ గారిలో [వాశాడని-సిద్ధాంతీకరించడం అసమంజసం. అలాంటి పొమ్మాలు మన వివాదాలలో ఉపకరి చవు—[గోరా

"కు విమర్శలు దేశ ప్రగతికి హానికరం"

[తిచూర్ సభలో శ్రీ డి. సంజీవయ్య [పసంగం

[తిచూర్, సెప్టెంబర్ 22 [పిటిఐ]

కేవలం బాధ్యతా రహితంగా ప్రభుత్వాన్ని విమర్శించటంవల్ల దేశ ప్రగతి కుంటు పడుతుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో [పసంగిస్తూ కాంగ్రెసు విమర్శను ఆహ్వానిస్తుందని అయితే అది వాస్తవ ఆధారాలపై ఆధారపడి శ్రీ సంజీవయ్య అన్నారు

స్వాతంత్ర్య సిద్ధి వాటిను డి నేటి వరకు కాంగ్రెసు పాలించి నప్పుడు మన నిజాయితీను శేర్కొంటూ పన్నీ అనారాయాలు తలిగినా వాటి వన్నిటినీ అధిగమించి [పజల జీవన స్థితిగతులను మరుగు పరచడానికి [పయత్నిస్తున్నారు అన్నారు

[పజల [పగతిని [పతిబంధకాలు పెట్టి అడ్డుకోవటం [పతిపక్షాల బాధ్యతలు కాదు. [పజల జీవన స్థితిగతులను మరుగు పరచడానికి [పయత్నిస్తున్నారు అన్నారు

నిజానికి [పజల [పగతిని

ఆంధ్రభూమి వివిధవాఙ్మయపుటలు

23 9 1962 ఆదివారం

హాస్య రసాలంకారాలు

(గత వారం తరువాయి)

[illegible]

రచన:

అవ్వారు చక్రధరరావు

[illegible]

గురజాడ వ్యావహారిక భాష

[illegible]

ఉర్దూ మహాకవులు

ఫైజ్, ఫైజ్

[illegible]

రచన

ఎ. ఫక్రుద్దీనోవ్

[illegible]

[మిగతా 4వ పేజీలో]

ఈవారం గ్రహబలం

23-9-1962 మొదలు 29-9-1962 వరకు

గ్రహస్థితి

మిధునంలో కుజుడు, కర్కాటకంలో రాహు కన్యలో రవి, వక్ర బుధుడు తులలో శుక్రుడు, ధనుస్సులో వక్ర శని కేతువులు, కుంభంలో వక్రి గురువు, కర్కాటక సింహ కన్యలలో చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక)

మీరు ధైర్య సాహసాలతోను, బుద్ధి బలముతోను ఎటువంటి పనైనా పూర్తి చేయ కలుగుతారు, ఇతరులకు ఉపకారాలు చేయడానికి ఉత్సాహం పెరుగుతుంది. మీకు ఎదురు ఉండదు. శత్రువులు కూడా మీకు అనుకూలురౌతారు. కొందరు మీ సంచితవాన్ని వివరీత అర్థాలుతీసి మీ వెనుక అసూయాప్రసంగాలు చేస్తారు దైవ బలంవల్ల మీకు ఎవరు అపకారాలు చేయలేరు. మీకు గౌరవ మర్యాదలు పెరుగుతాయి అధికారుల ఆదరాభిమానాలు సంపాదిస్తారు. సంఘ కార్యాలలో పాల్గొంటారు కోర్టు కచ్చేరీ వ్యవహారాలు అనుకూలించును. బంధుమిత్రుల శుభసంతోష కార్యాలలో పాల్గొంటారు. ఆదాయం తృప్తిగా ఉంటుంది. వింత వస్తువులు, బహుమతులు మీ మిత్రులు ఖర్చు చేస్తారు. కుటుంబంలో ఆనందంగా గడిచి పోతుంది మీ ప్రయత్నాలకు స్త్రీల ప్రోత్సాహ ముంటుంది. కవులు దస్తావేజులు వ్రాయడం పూర్తి చేస్తారు మాతన పరిచయాలు చేస్తారు. రిజిస్ట్రేషన్లు పూర్తి అవుతాయి. కమీషన్ కాంట్రాక్టుల వల్ల లాభాలు పొందుతారు. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. రచయితలకు, లలిత కళలకు సంబంధించిన వారికి ఉత్సాహం పెరుగుతుంది. ఉద్యోగ వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

మీకు శ్రమ ఎక్కువగా ఉంటుంది. మీరు కష్టపడి సాధించిన ఫలితాన్ని ఇతరులు అనుభవిస్తారు. పనులు తీరడ సుంటూ ఉండదు. ప్రతి విషయంలోనూ మాతన సమస్యలు ఎదురౌతూ ఉంటాయి. అప్పుడు కారణం లేని అసహనాలు పడుతూ ఉంటారు, విసుగుదల కోపం పెరుగుతుంది. ఆప్తులవల్ల సహాయాలతో సఫలురాకుండా తప్పించుకుంటారు. దూర బంధువుల నుండి ఆహ్వానాలు వచ్చును. ప్రయాణాలు చేస్తారు గొప్ప అధికారులను కలుసుకుంటారు. గృహములు భూములు అభివృద్ధికి మనుష్యులను పెంచుకొంటారు. ఆదాయం మామూలుగా ఉంటుంది. కొన్ని పద్దుబాట్లకు, పెట్టుబడులకు చేదుకుళ్ళు కావలసి ఉంటుంది. విద్యార్థులకు ఉత్సాహం పెరుగుతుంది, అభిమెంట్లు మొదట కొన్ని ఇబ్బందులు వచ్చి చివరకు పూర్తి అవుతాయి వైద్యులకు తీరిక ఉండదు. దైవచింతన పెరుగుతుంది భాగస్తులతోను, దాయాదుల తోను అభిప్రాయ భేధాలు వచ్చును స్నేక్యులేషన్ లాభిస్తుంది. కుటుంబంలో చిన్న చిన్న కలతలు వచ్చే సూచన లున్నవి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును ఉద్యోగం గౌరవంగా కరుపుకుపోతారు.

మిధునం

మృగశిర 3, 4, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

మీరు ప్రస్తుతంలో ఎవరిని దగ్గరకు చేర్చడం మంచిదో మీ ముందు ముఖస్తుతి చేసి వారికి కావలసిన పనులు చేయించుకుంటారు మీ కష్టాలకు ఎవరు సహాయం రారు. ఆదాయం కృప్తిగా ఉంటుంది మోసపోవడం వల్ల తోటివారు వల్ల సహాయం కలిగే మార్గం కనిపించినా ఆటంకాలు ఎదురవుతాయి. పట్టిన పని పూర్తి అయ్యేవరకు స్థిరపడుట మీ పూర్వపుణ్యం వల్ల దైవబలంతో ఎటువంటి సమస్యలైన ఎదుర్కొనగలుగుతారు. కుటుంబ విషయాలలో తొందర పాటు పడవద్దు అధికారుల వల్ల మంచి పేరు తెచ్చుకుంటారు కృపాములు, భూముల అభివృద్ధి పరచ కలుగుతారు విద్యార్థులకు శ్రమగా ఉన్నప్పటికీ ఫలితం అనుకూలంగా ఉంటుంది. కోర్టు కచ్చేరీ పనులు వాయిదా వేయడం కొంత అందు మీ తప్పు వృద్ధి కలుగుతుంది. దేవతా దర్శనం చేస్తారు. పిల్లల వల్ల ఆనందం కలుగుతుంది. పాడి పంటలు కృప్తిగా ఉంటాయి. ఆరోగ్యాలు జాగ్రత్తగా ఉండవు ప్రయాణాలు చేయడం మంచిది కాదు. వీత్రివ్యవహారాలు బంధువుల మధ్య జరిగి కలతలు కలుగుతాయి. వ్యవహారాలలో మీ పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలు మామూలుగా నడుస్తాయి. వృత్తి వ్యాపారాలలో కొత్త పనులు ఆదాయం కృప్తిగా ఉండును. ఉద్యోగస్థులకు శ్రమ పెరుగుతుంది. అధికారులతో వాదోపవాదాలు ఎదురుకుంటారు. కమీషన్ వేరాలు స్నేక్యులేషన్ లాభిస్తుంది. పదిమంది మీ చెంబడి ఉన్నారు. అందరూ మిమ్మల్ని మెచ్చుకోవాలని అనుకుంటారు. మంచి పనుల వ్యాపారాలకు వెచ్చులకు ప్రోత్సాహంగా ఉంటుంది. ప్రయాణాలు సాగవు ఆదాయం కృప్తిగా ఉండును. ఆరోగ్యం తృప్తిగా ఉంటుంది. విందు వస్తువులు, బహుమతులు మీ మిత్రులు ఖర్చు చేస్తారు. కుటుంబంలో ఆనందంగా గడిచి పోతుంది మీ ప్రయత్నాలకు స్త్రీల ప్రోత్సాహ ముంటుంది. కవులు దస్తావేజులు వ్రాయడం పూర్తి చేస్తారు మాతన పరిచయాలు చేస్తారు. రిజిస్ట్రేషన్లు పూర్తి అవుతాయి. కమీషన్ కాంట్రాక్టుల వల్ల లాభాలు పొందుతారు. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. రచయితలకు, లలిత కళలకు సంబంధించిన వారికి ఉత్సాహం పెరుగుతుంది. ఉద్యోగ వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీరు పట్టిన పట్టు విడవకుండా పనిచేస్తారు, దానిని కొందరు మూర్ఖత్వం కింద భావిస్తారు. మీ మమ్మల్ని గురించి ఎవరు ఏమనుకున్నా కార్యదీక్ష వదలరు. మాటలలో కోపం కనిపిస్తుంది. మాతన ప్రయత్నాలు చేస్తారు. వివాహాలలో జయం కలుగుతుంది కాంట్రాక్టు పనులకు నార్మల్ పెంచుకొంటారు. గవర్నమెంటు మంచి రావలసిన బిల్లులు, పెర్మిట్లకు అధికారుల సహాయం దొరుకుతుంది దేవతా దర్శనం చేస్తారు. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును. ఉద్యోగంలో కుతూహలంగా గడిచిపోతుంది ప్రయాణాలు సాగవు 29,30లలో శుభ వార్తలందుకుంటారు.

ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీరు శ్రమపడి పనులు జరుపుకుంటారు ఎదురుచూడని ఇబ్బందులు కొందరు అసూయాపరులు కలుగచేస్తారు. ప్రయత్నాలు చేస్తారు. మీ చాతుర్యానికి పనికి ఎదురురావు గౌరవమర్యాదలు పెరుగుతాయి మీ సంచితవల్ల మీతో పదిమంది తిరుగుతూ ఉంటారు. ఆదాయానికి మించి ఖర్చులవుతాయి దానికి మీ మెతకదనమే కారణం ఎదుటి వారి నిజాయితీలు తెలుసుకుంటారని వయత్నించరు. అందరూ మీ లాగే ఉంటారని అనుకుంటారు. స్త్రీలవల్ల నిందలు రాకుండా జాగ్రత్త పడండి. కార్యాలయాలలో ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయకండి వస్త్రాలు పూర్తి చేస్తారు అధికారులు మీ సామర్థ్యానికి సంతోషపడి సహాయం చేస్తారు శత్రుబాధలుండవు. కోర్టుకచ్చేరి పనులు అనుకూలించును. గురువుల వంటి పెద్దలను కలుసుకుంటారు. విద్యా వ్యాపారంగా లలో అనుకూలత లుంటాయి. పాడి పంటలు అభివృద్ధిగా ఉండును. ప్రయాణాలు సఫలం కలుగుతాయి. ఆదాయం కృప్తిగా ఉండును. ఉద్యోగస్థులకు పదవీ విరమణ కలిగి ఆందోళన కల్గుతూ ఉంటుంది. సంఘ కార్యాలలో పాల్గొంటారు. పెద్దల స్నేహితం లభిస్తుంది మీ వాక్చాతుర్యంతో చుట్టుపక్కల వారికి తావు ఇవ్వకుండా నటిస్తారు. దేవతారాధనం చేస్తారు మీ హృదయంలో దాచిపెట్టిన లేకుండా మండి పగలగొట్టినట్లు మాట్లాడుతారు. కొన్ని సందర్భాలలో అనిధంగా ఉండకపోతే విలువలేదు. బంధుమిత్ర వృద్ధి కల్గుతుంది. విందులలో పాల్గొంటారు. ప్రయాణములు వాహనములవల్ల లాభపడతారు. వ్యవహారాయ పుస్తకములు చదుకుగా సాగుతాయి వృత్తి వ్యాపారాలు ఉత్సాహంతో జరుపుకుంటారు ఉద్యోగంలో మాతన అవకాశాలు కల్గుతాయి.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ జ్యేష్ఠ)

మీకు నివిధమైన ఇబ్బందులూ రాకుండా పనులు బాగా జరిగి పోతాయి మీకు శ్రమ తగ్గించుకుంటారు మీ అనుచరులు సహాయం గా ఉంటారు. మీ వస్తువు ప్రయత్నాల కృషి ఫలితం ముందు ముందు అనుభవిస్తారు. మీ అభివృద్ధి చూసి ఓర్వలేని బంధువులు ఉత్సాహపడతారు. కొన్ని పనులు పూర్తి అవుతాయి. ఆదాయం పెరుగుతుంది. కొన్ని ఉపకారాలకు, దానాలకు ఖర్చు చేస్తారు. అనారోగ్యం తగ్గుతుంది. వాహనసుఖం పొందుతారు. స్త్రీలతో వాగ్వాదాలు రాకుండా చూసుకోండి లలిత కళలయందు విద్యాభివృద్ధియందు ఆసక్తి పెరుగుతుంది వృత్తి వ్యాపారాలు పెంపుదల ప్రయత్నాలు జరుపుతారు. ఉద్యోగంలో మీ ప్రయత్నాలు ఫలించి వచ్చును. 28 24లలో శుభ కార్యాలలోను, విందులలోను పాల్గొంటారు.

కుంభం

ధనిష్ట 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3,)

గౌరవ మర్యాదలు బాగుంటాయి కార్యములయి దుర్కృషిని అనుకూల ఫలితాలు పొందుతారు, పైకి దర్పంగా కనపడినా అంతరంగిక ఆందోళన కల్గుతూ ఉంటుంది. సంఘ కార్యాలలో పాల్గొంటారు. పెద్దల స్నేహితం లభిస్తుంది మీ వాక్చాతుర్యంతో చుట్టుపక్కల వారికి తావు ఇవ్వకుండా నటిస్తారు. దేవతారాధనం చేస్తారు మీ హృదయంలో దాచిపెట్టిన లేకుండా మండి పగలగొట్టినట్లు మాట్లాడుతారు. కొన్ని సందర్భాలలో అనిధంగా ఉండకపోతే విలువలేదు. బంధుమిత్ర వృద్ధి కల్గుతుంది. విందులలో పాల్గొంటారు ప్రయాణములు వాహనములవల్ల లాభపడతారు. వ్యవహారాయ పుస్తకములు చదుకుగా సాగుతాయి వృత్తి వ్యాపారాలు ఉత్సాహంతో జరుపుకుంటారు ఉద్యోగంలో మాతన అవకాశాలు కల్గుతాయి.

మీన రాశి ఫలితం

మీకు ఎంత శ్రమపడినా ఇతరులు మీద ఆధారపడనిదే పనులు నిర్వహించలేరు కొన్ని కారణాంతరాల చేత మనసుకు స్థైర్యము దక్కు అంతరంగిక విరోధులు మీ మీద దుష్ప్రచారాలు సాగించి ప్రయత్నాలు చేస్తారు వాటి వల్ల మీకు వచ్చే సహాయం లేకపోయినా మనసుకు క్షీణం లేకుండా పోతుంది మీకు ఎవరు సమకూర్చిన వాటిని ఎక్కువగా మనసుకు పట్టించుకోకండి. సుఖం తక్కువ మీపూర్వ పుణ్యంవల్ల ఒక అవుడు సహాయంగా ఉంటాడు ఆర్థికంగా లోటుండదు. కొన్ని సందర్భాలలో కొద్ది బుద్ధులు చేయవలసి ఉంటుంది. పెట్టుబడులు పెంచే సమయంకాదు. భాగస్తులతో వ్యవహారంలో ఓపిక్కు దుర్యోధనుని మాట్లాడడం మంచిది శుభకార్య ప్రయత్నాలకు అటంకాలు వచ్చును. పిల్లలవల్ల సంతోషం కల్గుతుంది. కోర్టుకచ్చేరి వ్యవహారాలకు కాలం అనుకూలంగా లేదు. కాంట్రాక్టు పనులకు అటంకాలు కల్గును విద్యార్థుల ప్రయత్నాలు కలిసి రావు ఇదివరకే జాగ్రత్త గా ఉండండి అధికారులను అసహనిస్తారు. వృత్తి వ్యాపారాలలో మాతన ఆలోచనలు కల్గుతాయి ఉద్యోగంలో సామాన్యంగా నడచిపోతుంది. కొరాంతమందు కొన్ని అనుకూలతలు కల్గుచును

మీ ప్రశ్నకు జవాబు

అ, కడుకాల: మీ ప్రయత్నము రెండు మాసముల లోపల అనుకూలించును.

ఆ. ఎస్, ఆర్. కా (కా మా రెడ్డి) మీకు అనుకూలమైన సంబంధము 16వ వయసులో వచ్చి వివాహమగును.

యం. వి. నా (యాకుత్పురా) మీకు వచ్చే ప్రమాదాలు ముందు అటంకములు తొలగి విద్యపూర్తి అగును గవర్నమెంటు నౌకరీ దొరకును వివాహము 28 వయసులో నల్లురు సంతానము వివాహానంతర రాజయోగము.

ప్రహ్లాద (నల్లకుంట) మీకు ఆశలు ఎక్కువ కృషి తక్కువ అశక్యార్థన యోగము లేదు. స్త్రీల వల్ల నిందలు వచ్చును. అనవసరపు వ్యవహారాలలో ప్రవేశించకుండా జాగ్రత్తగా ఉండండి.

మంజుల (సికింద్రాబాద్) మీరు కృషి చేస్తే వినిమా రంగంలో అభివృద్ధికి అవకాశాలున్నవి.

పో. ప్రసా. రావు (మారెడ్పల్లి) ప్రస్తుతమూడు మాసములలో పౌరకార్మిక దొరుకును, 1965 లో పెర్మనెంటు ఉద్యోగంలో స్థిరపడతారు.

గుం. వి. రావు (జీడిమెట్ల బాద్) 1962 నుండి మీకు అభివృద్ధి ప్రారంభమై ఉత్సాహంగా జీవితం గడుపుతారు

మా. తి రావు (మహబూబాబాద్) పదిమందిలో గౌరవము గాను ఇతరులకు సహాయం ఇచ్చి కాను లాభ పడుతారుగును. అందరకు ఉపకారిగా ఉండును.

కొ. గగనయ్య (శంకరపల్లి) యీ సంవత్సరములో లాభములు తృప్తిగా వచ్చి ఋణములు తగ్గుతాయి చేసుకుంటారు

గురజాడ వ్యావహారిక భాష

(రవి వెలిశారు తరువాయి)

ఈ ఉచ్చారణ తెలుగులో కొత్తగా ప్రవేశించడంవల్ల మన పూర్వులకి ఉచ్చారణకు గురు కల్పించలేదు గ్రాంథికభాష వాళ్ళకే వాళ్ళకి ఎక్కడో తెలిసి ఈ కొత్త ధ్వని అంటాడు. వ్యావహారిక భాషలో మా కొన్ని ఇంగ్లీషు మాటలు తెలుగువారు వాడుతున్నారని వాటిలో మా ఈ కొత్త ధ్వని తరుచువస్తుంది అందువల్ల దానిని తెలియజేయడానికి "కొటాడు కామిట" అని టకారం డకారాలు మీద గీత దివ్వెనుగా పెట్టి వారు 'డాన్సి గర్లు' కి దలర్సా పెట్టాను యుద్ధవైరి హోయింది: మధురవాణిని: పదిలపడ ళి, యేకలు: యేమ్మాయు మెడిసిన్ చేస్సయిరీ కన్యాశుల్కము పద మధ్యమందు పయి తము వాడుకలో ఉన్న ఉచ్చారణ సూచించడానికి పాలు అక్షరములు వాడినారు కొత్త ధ్వనులు కొత్త సంకేతము లేర్పరచినము కష్టమనుకుంటే వేటికి తరచ తరచలు మా తమే చేసే మని వండితు నను చూసూపుంటే అప్పారావుగారు ఎంతటి ప్రతిభాళాలో తెలుస్తుంది అయిన కన్యాశుల్కము వారికు లయిన "శ్రీ రామస్వామి చెట్టి అండ్ కో" వారికి అ ము ప యో గించ దలచిన కొత్తగుర్తుల విషయము ఎరుక పరచి వాటిని వారికి ప్రయోగింప చేశారు. తమ ఆశయాము సారముగా వారు పుస్తకము అచ్చు వేసినందుకు వారినిలినందిస్తారు.

అప్పారావుగారు కొన్ని కథలలో - దిద్దుబాటులో నూ మనము - విమతము అనే వాటిలో - కథా కథన సందర్భమున గ్రాంథిక భాషకు విన్నిహితముగా భాష రచించి.

పాత్రల సంభాషణలు మటుకు పాత్రోచితమైన వ్యావహారికములో ప్రవాళాయి. అవి వారి కథలలో తొలుతటివేమో. ఇతర కథలలో కథనమూ సంభాషణలూ రెండూ వ్యావహారిక భాషలో ఉన్నవి.

తెలుగు దేశములో వ్యవహారిక భాష బాగా ముఖముగా ఉన్నదని అవి అట్లుండడము సహజమూ అనివార్యమూ అనీ అట్లుండడములోనే బాగా ప్రవమైన ఇవమూ జీవమూ హాళమూ ఉన్నవి అని అప్పారావుగారు గుర్తించారు. ఆయా తీరు తెన్నులన్నీ అనగా వర్ణ వర్గ మత వృత్తి పాంత శేదాలలోనూ అనుభవములోనూ విజ్ఞానములోనూ వ్యక్తులకు గల తేడాలను బట్టిన్ని భాష పడే రీతుల వేరేల విధాల వ్యవహరించబడుతూ ఉండో ఆయన అతి జాగ్రత్తగా పరిశీలనలో గమనించి గుర్తుచుకొని నాటకాలలోనూ కథలలోనూ ఆయా ప్రాంతాల సంభాషణలలోనూ ఆ భాషాజానను యాథవత్తు సంక్రమ వినియోగము చేశారు. పాత్రోచిని ప్రజలమాట పరిశీలించి తత్త్వ గ్రహణము చేయడ లో వారికిగల అనక్తి అమెయము వీరేశలింగం పంతులుగారు వాడుక భాషలో వ్రాసినవనములు ప్రజానీకా వారి పాత్రలు మాట్లాడేభాష పాత్రోచితము కాదనీ కనిగారే ఆయా పాత్రల వెనుక నిలిచే మాట్లాడినటు స్ఫురిస్తుందనీ అప్పారావుగారు విమర్శించారు.

అప్పారావుగారి రచనలలో వైదికుల భాషలలోఒక ప్రత్యేక లక్షణము- ఉదాహరణలో పదజాలములో భావ వ్యక్తీకరణములో గోచరిస్తుంది విదూషకుడి భాషలోని ప్రత్యేకత వేరే విధమైనది. వేశ్యభాష ఇతర స్త్రీపాత్రల భాషకంటె భిన్నమైన ఎత్తో బాణాలుగా సరళంగా యుక్తి చాతుర్యముతోను విజ్ఞతతోను కూడుకొని ఉంటుంది. వారిది అచ్చంగా బ్రాహ్మణ కుటుంబాలలో ఉపయోగించే పదజాలం ఇంగ్లీషు చదువుకొన్న యువకులు మాటిమాటికి ఇంగ్లీషు మాటలు దొర్లిస్తూ వ్రాసినట్లే ధోరణి గిరీశం సంభాషణలలో అతి సహజంగా భావస్తుంది. వేపారి పంతులు భాష కోస్తు పరిభాష తొణికిసలాడుతూ వ్యవహార జ్ఞానము విల్లడిమందింది ఆస్థానపండితుల సంభాషణలలో సామాన్యంగా దొర్లే శాస్త్ర పారిభాషిక పదజాలమూ వాడబడుతుంది కనకదే పాండిత్య ధోరణి విల్లణీయములో స్ఫుటముగా కనబడుతుంది ఇంత వైవిధ్యము పాటిస్తూ వాస్తవ పరిస్థితులకి ప్రతిబింబముగా కావ్య ప్రపంచానికి సృష్టించిన అప్పారావుగారి ప్రతిభ అనన్యగోచరమే

కన్యాశుల్కానికి వెంటనే ప్రజామోదం

1897 ప్రాంతంలో అప్పారావుగారు కన్యాశుల్కం ప్రాసేవాటికి ఆయనపలె వ్యావహారిక భాష ప్రాపే జారెవరూ లేకపోయినా ఆగ్రహం వ్యక్తంచేయడమే తడవు అత్యంత ప్రజామోదము పొందినది. కొద్ది కాలంలో మొదటి కూర్పు వ్రతులన్నీ తెల్లిపోయినవని రెండవకూర్పు వేయించమని స్నేహితులు ఎంతగా ఒత్తిడి చేసినా ఆ పని 1909 వరకూ పొడ్యము కాలేదు. వాటకములోని ఇతివృత్తము, పాత్రపోషణమును హాస్యరసన్ని నిశితములను మాత్రమే కాకుండా అందులో వినియోగించిన నవీన భాషను కూడా కొందరు ఆమోదించారు ఆ భాష దేశపురోభివృద్ధికి విద్యావ్యాప్తికి చాలా దోహదము కలిగిస్తుందనే భావముతో వ్యవహరిశీలురూ అత్యంత మేధావులున్నూ మిసెస్. ఎ. వి. యస్. కళాశాలాధ్యక్షుడూ అయిన పి టి శ్రీనివాసయ్యంగార్ ఆ భాషను ఆదరించారు. ఇంచుమించు అదే కాలములో కె ఎ యేట్స్ స్కూల్లు తనిఖీ చేసే ఉద్యోగస్థుడుగా మొదటి నర్కిలీకి నియమితుడై నిలాఖ పట్నం రావడమూ అయిన డైరెక్ట్ మెథడ్ ఆఫ్ టీచింగ్ ఇంగ్లీషు బోధకు వ్యవేళ పిటడమూ జరిగినవి అనుకుపూర్వం ట్రాన్స్ లేషన్ మెథడ్ వాడుకలో ఉండేది ఇంగ్లీషులో ధకు సక్రమమైన కృషి జరుగుతూ ఉండగా తెలుగు భాషా బోధనకు బడబాదనే ఉదారభావముతో శ్రీనివాసయ్యంగారు ఒక నమూనాను ఆంగ్లాంధ్రీ భాషాభ్యసన

[మిగతా రవి వేదికలో]

హాస్య రసాంకారాలు

రవి వేదికి తరువాయి

అరుగుతూఉందో చూడ డి.

"వచ్చిపోయెడివాడు
వక్కాలకులకేద్య
గుగ్గిళ్ళకై వెండ్లి గుర మేడ్య
వలకిలోయలు భక్యాలకై యేడ్య
బలుపురోహితులు వేటులకు వెడ్య
వెండ్లి చేరంటాండ్రు
వెనుకాముల కేద్య
భాజా భజంత్రీలు పవ్వళేద్య
రాజబంధువులంత
గంకుముండల కేద్య
భాజారు వెలదులు పసుపు కేద్య
పోరతీమా ఉల కాడుబిడ్డలు వేద్య
కట్నంబుకై గ్రామకరణ మేడ్య
వెద్దనుగండని పెండి కూతురు యేడ్య
పిల్లచిన్నదటంచు జెబిమి కేడ్య
దాబ్బుగా నిన్ని యేడ్పుల
నాగె పెండి
సరసశాకూరి లోపల చిరసముగమ.

..... చాటువు

"అదరూ శ్రీవైష్ణవులే బుర్రెడు రొయ్యి లెగిరిపోయాయనే" మరొకపామెత. ఇటువంటివి చమత్కార దృష్ట్యా కల్పించినవి. శ్రీవైష్ణవులు కాయకూరలు తింటూవున్నా....బుర్రెడు రొయ్యలు ఎగిరిపోయాయని అంటాడు. ఈమాటకారి. జనజీవనమాధ్యమ యొక్క అభిప్రాయాన్నిబట్టి ఈసామెత జనించినదని మరొకరివాదన. తర్క వితర్కాలకు స్థానంకలిగినదే ఇటువంటి సామెతలు నిరాశ్రమైనవి. పొటుచెక్కల ఒక్కొటట్టు సవ్యంగానే సామెతలు పద్యరూపంలోకూడా చాలా ఉన్నాయి. సామెతలను ప్రయోగ చమత్కృతి సమసరించి ఉపయోగి చినట్లయితే ఆ భావానికి హాస్యానికి కొదువ ఉండదు. శ్రీవాధుడు రచించిన శృంగార వైద్యం అల్లసాని పెద్దనార్యుడు రచించిన మనుచరిత్రలోను ఇటువంటివి కొలవు.

హాస్యస్ఫుటికి లభించే రసవత్తరమైన పద్యాలు కథలు వ్యాసాలు సామెతలు మొదలైనవి గుప్త భారతీయ సంస్కృతికి స్వర్ణ చిహ్నాలు. ప్రేయసి ప్రియుల ప్రేమలేఖల్లో అనందాన్ని వొలికించే సంఘటనలు- పద్యాల అల్లికతో తమామాగా ఉంటుంది. హృదయాలలోని భావాలను మాటలద్వారా మార్చి పారితోష పీచికల సోలలాడించే పదుటనలను రసవత్తరమైన పదాల పేర్పిడితో అల్లిబిల్లిగా అల్లుతారు. కవిహృదయంలో అత్యంతోలేని సంఘటనలను ప్రేయసి ప్రియులు హృదయాన్ని అత్తుకునే విధంగా వ్రాసుకుంటారు. నవరసాలు ఒకటోటి దప్పికతో ఉన్న హృదయాన్ని చల్లబరిచే కాముకుల గాధలు దిగంత విశ్రుతికి రిని అందుకునేటట్లు భావిస్తారు. జీవిత గమనాన్ని గుర్తించలేక ప్రతుకు భారముతో కృంగి కృమించి వేదనతో భారవడే నిరాశా జీవులకు జీవితంలో భార్యాభిడ్డలద్వారా ఆనందం అమరాగవాత్సల్యం హాస్యం కలిగించి వేదనతో భారవడే నిరాశా జీవులకు జీవితంలో భార్యాభిడ్డలద్వారా ఆనందం అమరాగవాత్సల్యం హాస్యం సంతాలకు సన్నిహితంగా ఉంటుంది. హాస్యమనేకళ జీవనాసుఖకన్నింటికంటె ఒక్క మానవుడికి మాత్రమే లభించింది. అందువల్ల హాస్యం అనుభవించడంలో మనోవిశాలం రెండి మానవజీవితానికి పురోగమనానికి చక్కటి ఉత్సాహం అభిరుచి లభిస్తుంది.

"కులగోత్రాలు" బృందానికి విందు

'కులగోత్రాలు" చిత్రంసాధించిన విజయాన్ని పురస్కరించుకొని నిర్మాత, నటీనటులు ప్రసాద్ పిక్చర్స్ సాంకేతిక బృందానికి నవయుగ ఫిలిమ్స్వారు ఈ వెల 16వ తేదీన పారిస్థుడియోలో ఆల్పాహారం విందుచేశారు. శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతన సభ జరుగగా నవయుగ ఫిలిమ్స్ మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ కె. శ్రీనివాసరావు చిత్రనిర్మాత దర్శకుడు, కళాకారులకు పూలమాలలు వేశారు.

ఆహ్వానితులలో శ్రీ రామకృష్ణ ప్రసాద్ ఆంధ్ర థియేటర్స్ డి యో స్ శ్రీ డి. మధుసూదనరావు అన్నపూర్ణా పిక్చర్స్ శ్రీ ఆదుర్తి సుబ్బారావు భాబూమూవీస్ శ్రీ మతి లక్ష్మీ రాజ్యం రాజ్యం పిక్చర్స్ శ్రీ పి.వి. ఆర్. ప్రసాద్ జాగర్లమూడి ఫిలిమ్స్ శ్రీ మదరీలాల్ సహాయ రాజశ్రీ పొడక్షన్స్ ముఖ్యులు

శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రసంగిస్తూ. సినిమాకు చెందిన ఇందరు పరిశ్రమలను ఈ సభలో చూడటం హర్షదాయకమని అన్నారు. చిత్రపరిశ్రమ మరింత అభివృద్ధిచెంద గలదని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

శ్రీ కె. పద్మనాభస్వామి పసంగించారు. నవయుగఫిలిమ్స్ మేనేజర్ శ్రీ కె. వరదయ్య వందనసమర్పణ చేశారు.

■ ■ ■

చిత్రపరిచయం:

